# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 13 మే 2025

DIGITAL EDITION







# హైదరాబాద్‌కు బ్రాండ్

# అంబాసిడర్లుగా మారాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నాం..అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త క్యాంపస్ ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో హైదరాబాద్ దూసుకుపోతోందని హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని.. మన విజయాలను ప్రపంచానికి చూపాలనిపిలుపునిచ్చారు.నిరుద్యోగులకు తమ ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఇంకా అనేక రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ కు హబ్‌గా మారిందన్నారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందన్నారు. నగరంలో అనేక ప్రముఖ కంపెనీలు తమ క్యాంపస్ లను విస్తరిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు.

# "నన్ను రెచ్చగొట్టకండి"



ప్రజా గొంతుక డెస్క్ నన్ను రెచ్చగొట్టకండి అంటూ కవిత తీవ్రంగా స్పందించారు. ఆరు నెలలు జైల్లో ఉన్నది సరిపోదా? ఇంకా నన్ను ఇబ్బంది పెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను రెచ్చగొడితే మరింత గట్టిగా స్పందిస్తానని హెచ్చరించారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ నాయకత్వం స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, ఇటీవల మేడే సందర్భంగా కవిత మాట్లాడుతూ, భౌగోళిక తెలంగాణ సాధించుకున్నా సామాజిక తెలంగాణ పూర్తిస్థాయిలో నెరవేరలేదని వ్యాఖ్యానించారు. ఇది బీఆర్ఎస్ పార్టీతో పాటు, గత పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వంపై పరోక్ష విమర్శగా ప్రత్యర్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోని పరిపాలనపైనే కవిత విమర్శలు చేస్తున్నారనే చర్చ మొదలైంది. ఈ వ్యాఖ్యలు, ఆమె వైఖరి ఆధారంగానే కవిత బీఆర్ఎస్‌ను వీడి కొత్త పార్టీని స్థాపించే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారంపై స్పందిస్తూనే కవిత తాజాగా పై విధంగా వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ ఆర్టిఐ కమిషనర్ల నియామకం

ప్రజా గొంతుక డెస్క్తెలంగాణ ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సమాచార శాఖలో నలుగురు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.గత రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పదవుల్లో పీవీ శ్రీనివాస్ రావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, మోహసిన్ పర్వీన్, దేశాల భూపాల్ లను కమిషనర్లుగా నియమిస్తూ రాష్ట్ర సీఎస్ రామకృష్ణా రావుఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వీరంతా మూడేళ్ల పదవిలో కొనసాగుతారు. కాగా ఇదివరకే సమాచారశాఖ ప్రధాన కమిషనర్ గా జి. చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం.






# గవర్నర్తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. ఇవాళ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు.భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థితులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగానూ ఉత్కంఠగా మారింది.

# లండన్ లో రామ్ చరణ్ మైనపు విగ్రహావిష్కరణ

ప్రజా గొంతుక డెస్క్ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో తెలుగు హీరో రామ్ చరణ్ మైనపు విగ్రహావిష్కరణ తాజాగా జరిగింది.కార్యక్రమానికి చరణ్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి



# కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరంతరంగా విద్యుత్తు సరఫరా...



ప్రజా గొంతుక డెస్క్ విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, అకుంఠిత దీక్ష, నిబద్ధతతో సిబ్బంది పనిచేయడం వల్లే సాధ్యమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంట్ ఉండదని దుష్ప్రచారం చేసిన వారికి చెంపపెట్టు లాగా ఈ ఏడాది మార్చిలో 17,162 మెగావాట్లకు పైగా పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం కూడా కరెంటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసి వారి విమర్శలను తిప్పి కొట్టిన విద్యుత్తు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉన్నత స్థాయిలో నేను, యజమాన్యాలు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో అమలు చేస్తున్న సేవలను గుర్తించి అభినందించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజల కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బందిని ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పదోన్నతుల సమస్యను అధికారులంలోకి రాగానే పరిష్కరించి వేల మందికి పదోన్నతులు కల్పించామన్నారు.

# యువకుల చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేత.కుమ్మరి స్వామి మొదటి బహుమతి 10000/- రూపాయలు ఇవ్వడం జరిగింది
బిజెపి మండల అధ్యక్షులు గుడల వెంకటేష్ రెండో బహుమతిగా 5000/- రూపాయలు ఇవ్వడం జరిగింది.
మేకల రామస్వామి సెంట్రింగ్ శిల్డుల దాత. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



కలకచర్ల మండల కేంద్రంలో గత రెండు రోజులుగా శివాజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో డబల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినారు.ఫైనల్ విజేతలుగా నిలిచిన బోట్ల రమేష్ నాయక్ పోలీస్,రాజ్ కుమార్ జట్టుకు కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి మొదటి బహుమతి 10,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా రన్నర్ గా నిలిచిన గుడాల రమేష్, కొనిగల్ల రవి ఉపాధ్యాయులు టీంకు బిజెపి మండల అధ్యక్షులు గుడల వెంకటేష్ రెండో బహుమతిగా 5000/- రూపాయలు నగదుతో పాటు, ట్రోఫీలను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,సీనియర్ క్రీడాకారుడు మురళి ఉపాధ్యాయులు,గాదె వెంకటేష్, సిహెచ్ తిరుపతి,పిట్ల నరేష్, అంగడి ప్రవీణ్ కుమార్,జెల్ల బాలు, గుడాల శ్రీనివాస్,భోగం కృష్ణ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేలకోట్లు వెచ్చేంచి కలెక్టర్ భవనం...

-మండుటెండల్లో పార్కింగ్,పార్కింగ్ షెడ్యూస్ లేక చెట్లే అవసం,
ప్రజావాణికీ వచ్చే ఫిర్యాదు దారుల వాహనాలు మండుటేండల్లో,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12( ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాలు ఏర్పాటు చేయగా అందులో జోగుళాంబ గద్వాల జిల్లా 2016 సంవత్సరంలో ఏర్పాటు కాగా కాలక్రమేణా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయం వేలకోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టారు.అన్నీ హంగులతో నిర్మాణం చేపట్టిన కొన్ని లోపాలు మాత్రం స్పష్టంగా కన్పిస్తున్నాయి.విశాలంగా గదులు గార్డెన్, జాతీయజెండాతో కలెక్టర్ కార్యాలయ భవనం హుందగా కన్పిస్తున్న ప్పటికి ప్రతి సోమవారం సమస్యలతో ప్రజావాణికీ వచ్చే వాహనదారుల బండ్లు మాత్రం పార్కింగ్ నీడ లేక చెట్లు క్రింద మండుటెండల్లో వాహనాలను పెట్టి కాలం వెళ్ళాతిస్తున్నారు.వేసవికాలం అధిక తాపం వేడిమికి అనుకోని ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరన్నాది ఆలోచన చెయ్యాలని వాహనదారులు వాపోతున్నారు.కనీసం ఈ మూడు మసాలలో రెండు మాసాలు పూర్తిగా కాగా ఈ మాసంలో అధికాతాపం ఉండటం వల్ల చలువ పందిళ్ళు వేస్తె కోద్దిగైన ఉపశమనం కల్గుతుందాని వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# సమ్మె నోటీస్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి వాటి అమలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది కాబట్టి ఆ యొక్క చట్టాలను అమలు చేసి కార్మిక వ్యవస్థను నిర్వరియం చేయటం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కుట్రను అమలు చేయాలని చూస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం యొక్క నిరంకుశ్వత్వానికి వ్యతిరేకంగా భారతదేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్ లు 20వ తారీకు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది ఈ యొక్క సమ్మె కు సంబంధించి అనగా 12/ 0 5 /20 25 నుండి ప్రతిరోజు సమ్మెకు సంబంధించిన కార్యచరణ విధి విధానాల సంబంధించి మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి కోరంపల్లి చంటి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ అఖిలపక్షం సమావేశానికి అన్ని ట్రేడ్ యూనియన్ సంఘాల మద్దతు ప్రకటించాయి వివిధ పార్టీల ట్రేడ్ యూనియన్ల నాయకులు హాజరై సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నుండి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా ఏఐటియుసి నుండి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి సిపిఎం సిఐటియు నుండి రాష్ట్ర కార్యదర్శి శీలం నరసింహారావు కర్నాటి రామారావు ఐఎన్టీయూసీ మధిర పట్టణ అధ్యక్షుడు ఎస్కే బాజీ అలాగే ఈ యొక్క సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు ధారా బాలరాజు ఐలూరి సత్యనారాయణ రెడ్డి దుంప వెంకటేశ్వర్ రెడ్డి చిలువేరు బుచ్చిరామయ్య అద్దంకి రవి నిడమానూరు వంశీ పాటిబండ్ల సత్యంబాబు ఓట్ల కొండలరావు పడికంటి మురళి పాపినేని రామ నర్సయ్య తేలప్రోలు రాధాకృష్ణ చెరుకూరి వెంకటేశ్వరరావు పి రామకృష్ణారావు వి రామకృష్ణ బాణావత్ రమణా నాయక్ సూర్యదేవర కోటేశ్వరరావు గోపాలరావు కరనాటి శ్రీను మైలవరపు శ్రీలక్ష్మి బాహటం వనజ ఎస్ కే జానీ మైలవరపు చక్రి మాగం ప్రసాద్ కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం అభివృద్ధికి సహకరించండి.

శివంపేట.ప్రజాగంతుక న్యూస్, మే 12 :



మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో పురాతన దేవాలయం శ్రీ కోదండ రామస్వామి ఆలయం, ప్రహరీ గోడ శిథిలమై, ధ్వజస్తంభం లేక, విద్యుత్ లేక చీకటిగా ఆలయం. తెలంగాణలో రెండవ భద్రాచలంగా ప్రసిద్ధి చెందింది. శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి దాతలు సహకరించి ఆలయ ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ వేద పండితులు శాస్త్రుల శ్రీవత్సవ శర్మ స్పందించారు. సొంత డబ్బులతో ప్రహరీ గోడ పనులను ప్రారంభించడం జరిగింది.

# మానవ హక్కుల కమిటీ జిల్లా స్థాయి సమావేశం.

పాల్గొన్న శివంపేట మండల అధ్యక్షులు సంద్రా సుదర్శనం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 12:




జిల్లా స్థాయి NHRC సమావేశంలో మాట్లాడుతున్న శివంపేట మండల అధ్యక్షులు

మెదక్ లో ఆదివారం రోజున జరిగిన మానవ హక్కుల కమిషన్ జిల్లాస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు ములకల సాయిప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు పాముల నారాయణ, తోటరాజయ్య, నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పల్లె రాజు ముదిరాజ్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి వెంకటేష్ యాదవ్,రాధాకృష్ణ, శివంపేట మండల అధ్యక్షులు సంద్ర సుదర్శనం మరియు జిల్లా కమిటీ బాధ్యులు జిల్లాలోని అన్ని మండలాల జాతీయ మానవ హక్కుల కమిటీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పెద్దదిన్నె

-నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా,-ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్,.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 ( ప్రజా గొంతుక):




ఇట్టి దేవస్థానం కమిటీ సభ్యులుగా నియమింపబడిన వారికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఆలయంలో జరగబోయే ప్రతి ఒక్క విషయా లలో కమిటీ సభ్యులు అందరూ కలిసి ముందుకు తీసుకు వెళ్లాలని ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాయ సహకారాలు ఎల్లప్పు డూ ఉంటాయని అదేవి ధంగా గ్రామానికి సంబంధించిన విషయాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ పేదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ విషయాన్ని మీరం దరూ మరువక అన్ని విధా లుగా మీరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ రైతులకు యువకులకు వృద్ధులకు ప్రతి ఒక్కరికి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం గా పెట్టుకుందని అన్నారు. శ్రీ ల క్ష్మీ వెం కటే శ్వర స్వామి దేవస్థానం పెద్దదిన్నె గ్రామంలో ఉన్నటువంటి నూతన పాల కవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సంద ర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియపరుస్తూ అలంపూర్ నియోజ కవర్గంలో మిగిలి ఉన్న దేవస్థానాలు కానీ అభివృద్ధిలోకి రాబోతున్నాయని తెలియ పరిచారు ఇట్టి దేవస్థానానికి పాలకవర్గా నికి నియమితులైన వారు ఎండి జయసింహ చైర్మన్. పాండు రంగయ్య ఎక్స్ అఫ్షియా మెంబర్. వెంకటరమణ శెట్టి సభ్యులు జి నారాయణ సభ్యులు ఆవుల జయన్న సభ్యులు వెంకటేష్ సభ్యులు దొడ్ల నవత సభ్యులు కే నాగలక్ష్మిసభ్యులుగానియమింపడం జరిగినది.ఈ కార్యక్రమంలో జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, ఇటిక్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంకటి రాజేష్, సోమిరెడ్డి ఎక్స్ ఎంపిటిసి, శ్రీనాథ్ రెడ్డి మాజీ సర్పంచ్, మద్దిలేటి పవన్ అడ్వకేట్, ఆయా మండల పార్టీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజకీయ జోక్యం తగదు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి డిమాండ్. భువనగిరి మే 12 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో. మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులను గుర్తించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని సొంత పార్టీ వాళ్లకు ఇండ్లు ఇయ్యడం సరైన పద్ధతి కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు.ఎలాంటి ఒత్తిడిలకు లొంగకుండా నిజమైన అర్హులకు న్యాయం చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు పెట్టుకున్న వారికి అందరికీ సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్ మంజూరు చేయాలని వారన్నారు. ఇప్పటికైనా పేద నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువ వికాస్ పథకం లోన్ లు గుర్తించి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే మే నెల చివరి వారంలో ప్రభుత్వ కార్యాలయల ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన.డిమాండ్ చేశారు.ఎంపీడీవో వివరణ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో.మండలంలోని అన్ని గ్రామాలలో రాజకీయ ఒత్తిడి లొంగకుండా తాము నిజమైన అర్హులను గుర్తిస్తున్నామని స్థానిక ఎంపీడీవో జితేందర్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధితో తెలిపారు




# వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవికాల వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరానికి వస్తున్న క్రీడాకారులకు వెల్మకన్నె గ్రామ మాజీ ఎంపీటీసీ కంపే దుర్గయ్య అరటి పండ్లు,స్నాక్స్ పంచారు( అందించారు)

( ప్రజా గొంతుక ప్రతినిధి :ఉప్పరగొని లింగస్వామి: మునుగోడు )



మునుగోడు నియోజకవర్గం లోని గట్టుప్పల్ మండలం వేల్మకన్య గ్రామంలో నిర్వహించబడుతున్న వేసవి కాల వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరానికి వస్తున్న క్రీడాకారులకు వెల్మకన్నె గ్రామం మాజీ ఎంపీటీసీ కంపే దుర్గయ్య అరటిపళ్ళు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల బిజెపి అధ్యక్షుడు రావుల ఎల్లప్ప, నీలా అంజయ్య,లోగి,రమేష్ క్రీడాకారులు రావుల నవీన్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు. %జుచీణ

# ప్రజావాణికి 75 ఫిర్యాదులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 ( ప్రజా గొంతుక):

ప్రజావాణి కార్యక్రమానికిప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తరుగు పేరుతో వడ్ల రైతులను నిట్ట నిలువుగా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్...


-బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,తక్షణమే వడ్లు పండించిన ప్రతి రైతుకు గన్ని బ్యాగులు ఇవ్వాలని డిమాండ్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజా గొంతుక ):



గద్వాల కలెక్టర్ కార్యాలయం గేటు దగ్గర నిరసన చేస్తున్న రైతులకు మద్దతు గా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రా ములు గారితో కలిసి మద్దతు తెలపడం జరిగిందిఅనంతరం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూజిల్లాలోని ఉన్న 69 వడ్ల కొనుగోలు కేంద్రాల్లో భారీ ఎత్తున దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సెంటర్ నిర్వాహకులు..తరుగు పేరుతో క్వింటంకు 2 కేజీ ల అదనంగా వడ్లు తీయడం ఇది దుర్మార్గం ఇది రైతును దోపిడీ చేయడమే..గతంలో పలుమార్లు కలెక్టర్ కి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.అయినా స్పందన లేదు తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బస్తాకు 40 కేజీలు మరియు బస్తా బరువు మాత్రమే కాంట వేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలనివిన్నవించారు.అదేవిధంగా ఇప్పుడున్న వాతావరణ ప్రకారం వర్షాలు పడే సూచనలు ఎక్కువగా ఉన్నాయి ఒకవేళ భారీ ఎత్తున వర్షాలు కూడా పడితే వడ్ల సెంటర్ల దగ్గర వడ్లు నాని ముద్దాయి వరద పోయే పరిస్థితి ఉన్నది. అట్ల జరిగితే ఆ రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే ప్రతి రైతుకు వెంటనే గన్ని బ్యాగులు ఇచ్చి ఆ ధ్యానాన్ని వెంట వెంటనే కాంట వేసి మిల్లులకు తరలించా లని తెలిపారు.సెంటర్ల నిర్వాహ కులు రైతుల నుండి వడ్లను దోపిడీ చేస్తూ రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి ఉంది. ఎక్కువ వడ్లు పడితేనే మీకు గన్ బ్యాగులు ఇస్తామని బెదిరించడం సమంజసం కాదుఅదేవిధంగా పక్క రాష్ట్రమైన కర్ణాటక రాయలసీమ నుండి వచ్చే వడ్లను ఇక్కడ కొంతమంది దళారులు కాంట వేసి సొమ్ము చేసుకుంటున్నారు. దాని వలన స్థానికులకు తీవ్రమైన ఇబ్బంది అవుతుంది కాబట్టి వాటి పైన కూడా దృష్టి పెట్టాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు.ఇప్పుడున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల కు ఏఒక్కహామీనికూడానెరవేర్చడం లేదు,రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా చేయలే దు రైతు భరోసా ఇవ్వలేదు మరి 6 గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదు 420 హామీలు ఇచ్చి ఇవాళ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి..నాకు అప్పు పుడతాలేదు. నన్ను ఎవరు నమ్ము తలేరు. నన్ను దొంగలాగా చూస్తు న్నారని మాట్లాడడం ఇది సిగ్గుచేటు నీ చేతనైతే పరిపాలన చేయి లేక పోతే రాజీనామా చేసి వెళ్లిపో అని డిమాండ్ చేశారు. అంతేగాని తెలంగాణ రాష్ట్ర పరువును బజారుకు ఈడ్చువద్దు అని ఎద్దేవా చేశారు.అదేవిధంగా ఐజ మండలంలోని పలు గ్రామాల రైతులు రాజపురం పులికల్ బైనపల్లె రైతులు వారి కొనుగోలు కేంద్రం గురించి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బందే నవాజ్, మైబు, టవర్ మాగ్బుల్, దండోరా ఆంజనేయులు, హనుమంతు, అంబేద్కర్ ఆల్ ఇండియా సంఘం నాయకులు ప్రకాష్,పులికల్ భీమన్న, మోజెష్, చిన్న మరియు రైతులు శేఖర్, ఆంజనేయులు, కలుగొట్ల మధు, దస్తగిరి, నాగరాజు, రాఘవ, గోవిందు, తేజ, లక్ష్మణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# .బుద్ధ పూర్ణిమ విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిందే...

ప్రజా గొంతుక డెస్క్( మే 12 ):



బౌద్ధ మత స్థాపకుడైన గౌతమ బుద్ధుడి జన్మదినోత్సవాన్నే బుద్ధ పూర్ణిమగా జరుపుకుంటారు. నేపాల్లోని లుంబినీలో జన్మించిన బుద్ధుని జీవితంలో మూడు కీలక సంఘటనలు ఈ పౌర్ణమి రోజున జరిగాయి. అవి ఏమిటంటే.. లుంబినీలో జననం, ఆరేళ్ల శ్రమ తర్వాత బోధి చెట్టు కింద జ్ఞానోదయం, 80 ఏళ్ల వయసులో కుసినారాలో మరణం. అందుకే బౌద్ధులకు ఈ రోజు పవిత్రమైనది. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఈ రోజును బుద్ధ పూర్ణిమగా ఘనంగా జరుపుకుంటారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

6 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ ల ఏర్పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



తిరుమలాయపాలెం ప్రజాగొంతుక న్యూస్. : నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు.తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్ కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

# సబ్స్టేషన్ నందు నూతన విద్యుత్ పవర్ ట్రాన్స్ఫారం ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర మండలం సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో రైతుల వ్యవసాయ విద్యుత్ వాడకంతో మరియు వేసవి తీవ్రతతో గరిష్ట స్థాయిలో విద్యుత్ వాడకం పెరగడంతో అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 3.15 యం వి ఏ పవర్ ట్రాన్స్ఫారం స్థానంలో 53 లక్షల రూపాయల వ్యయంతో 5యం వి ఏ పవర్ ట్రాన్స్ఫారం ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఖమ్మం సర్కిల్ పరిధిలో అధిక విద్యుత్ లోడ్ పెరిగిన సబ్ స్టేషన్ ల నందు అధిక లోడు కలిగిన నూతన విద్యుత్ పవర్ ట్రాన్స్ ఫారములు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు ఎంఆర్ టి డిఈ బద్రుపవర్, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ ట్రాన్స్ ఫారమ్స్ ఏడిఈ రాందాస్, మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి, రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ సిబ్బంది గౌస్ శ్రీనివాస్, వెంకటేశ్వరావు నాగరాజు బాబు సాహెబ్ నవీన్ మరియు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకకు హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన...

మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని తుమ్మలచెరువు గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకకు హాజరై, నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. వీరివెంట, మాజీ సర్పంచ్ గడ్డన్న రాయపురంవీరేష్,గోవర్ధన్,గంగాధర్, శ్రీనివాసులు,కామేష్ తదితరులు ఉన్నారు.



# అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తిని పరామర్శించిన డాక్టర్ కోటా రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఖమ్మం లోని కిమ్స్ హాస్పిటల్ నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పరామర్శించారు. వారి రిపోర్ట్స్ పరిశీలించి ఆరోగ్య వివరాలు వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.రాంబాబు వెంట టీ ఏ సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ ఉన్నారు.

# ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

రూ.27 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో రూ.27 కోట్ల టీవీవీపీ నిధులతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో 30 పడకల నుంచి స్థాయి పెంచుతూ 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా,వివిధ మండలాల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం...

ఇదొక సువర్ణ అవకాశం,-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజా గొంతుక ):



తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేశారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలోలైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. అభ్యర్థుల ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తు విధానం దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) అర్హులైన అభ్యర్థులు ఓ.సి.అభ్యర్థులకు రూ.10,000/-బి.సి.అభ్యర్థులకు రూ.5,000/-ఎస్. సి./ ఎస్.టి.అభ్యర్థులకు రూ.2,500/- ఫీజు పురుషము చెల్లించాల్సి ఉంటుందన్నారు.లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు.

# సిపిఐ నూతన కార్యవర్గ ఎన్నిక.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మర్రిగూడ మండలం మహాసభ మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ ఆఫీసులో జిల్లా బాలకృష్ణ గారి అధ్యక్షతన జరిగినది .మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మాహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని దానిలో భాగంగానే గత బడ్జెట్లో మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 80 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. ఈ పథకానికి అవసరమైన 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించి ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగాబందిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు పనిచేసే దగ్గర కనీస అవసరాలు అయినా మంచినీళ్లు , టెంటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు పని ప్రదేశాల్లో అందుబాటు ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన 6 గ్యారంటీలని అమలు చేయాలని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని ఇంటి స్థలాలు ఉండి ఇల్లు లేని వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానీ మియా, సిపిఐ మండల కార్యదర్శి బిక్షం రెడ్డి,బాలకృష్ణ అంజయ్య, రామలింగయ్య లింగస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. అధ్యక్షులుగా జిల్లా బాలకృష్ణ, కార్యదర్శిగా జక్కలి అంజయ్య సహాయ కార్యదర్శిగా, శిరసాల రామలింగం ఉపాధ్యక్షులుగా, బుర్ర నరసింహ కోశాధికారి,నకరాకంటి లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 12 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం దొంతి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని అన్నారు. ప్రజలపై స్వామి వారు చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం, మహిపాల్ రెడ్డి, శివంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 28 వ సారి కొండగట్టు క్షేత్ర గిరి ప్రదక్షిణ

ప్రజా గొంతుక /మల్యాల



మల్యాల మండలం కొండగట్టు గిరి ప్రదక్షిణ సోమవారం పౌర్ణమి రోజున ఉదయం 6:00 గంటలకు దిగువ కొండగట్టు లో సురేష్ ఆత్మరామ్ మహారాజ్ చిలుకూరు బాలాజీ దేవాలయం శివాలయ అర్చకులు అధ్వర్యంలో భక్తులతో కలసి కొండగట్టు గిరి ప్రదక్షిణ 28వ సారి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.కొండగట్టు గిరి ప్రదక్షిణ కు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సురేష్ ఆత్మరామ్ మాట్లాడుతూ.సీత రామ ,లక్ష్మణసహిత హనుమంతుని పరిపూర్ణనుగ్రహం పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలగాలన్నారు.కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణలో పాల్గోనుట వలన మీ అన్నిబాధలను, సర్వగ్రహ,శని పీడలు తొలగిపోతాయన్నారు.పరిసర ప్రాంతాల భక్తులు కొండగట్టు గిరి ప్రదీక్షిణ కు కదలిరండి. అంటూ సురేష్ ఆత్మరామ్ భక్తులకు పిలుపునిచ్చారు..



# లెంకల పల్లి గ్రామంలో టీడీపీ నూతన గ్రామ శాఖ ఎన్నిక.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండల లేంకల పల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న, టిడిపి ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు పోలే మల్లయ్య ,మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య,సోమవారం నాడు మర్రిగూడ మండలం లంకల పల్లి పట్టణ కేంద్రంలో టిడిపి కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ డిజిటల్ కార్డులు పంపిణీచేసి, లంకలపల్లిటిడిపి నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా వరికుప్పల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోలే సాయి తేజ,ప్రధాన కార్యదర్శి బరిగల గణేష్, బూతు అధ్యక్షులు బరిగల నాగరాజునుఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న, టిడిపి ఎస్సీ సెల్ మర్రిగూడ మండలఅధ్యక్షులు పోలే మల్లయ్య, పుప్పాల యాదయ్య, ఏర్పుల కృష్ణవేణి, బక్కమ్మ, ఏర్పులరాకేష్, ఏర్పుల గణేష్, వరికుప్పల రేణుక, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ సందర్శనలు చేసి అవగాహన కల్పించాలి.

సిడిపిఓ హేమ భార్గవి
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 12 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, అంగన్వాడి టీచర్లు గృహ సందర్శన నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి మేడం తెలిపారు. సోమవారం శివంపేటలో అంగన్వాడి టీచర్ తో కలిసి సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ లబ్ధిదారుల గృహ సందర్శన ర ద్వారా అంగన్వాడి కేంద్రంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సామాగ్రి వారి ఇంటి వద్దకు తీసుకువెళ్లి అంగన్వాడి కేంద్రాలలో చేసే కార్యక్రమాలు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లగా నమోదును పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా తక్కువ బరువు ఉన్న పిల్లలను స్వయంగా ఎత్తు బరువులను చూసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం సిడిపిఓ అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు. పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు బరువు సరిగా లేనట్లయితే అదనపు ఆహారం అందించేలా కృషి చేయాలి అన్నారు. అంగన్వాడి టీచర్లు లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి సేవలను లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రద్దు చేయమని వినతి పత్రం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 12 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగాయి పల్లి గ్రామానికి చెందిన చిన్న దాసరి పోచమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినారు. కావున ప్రభుత్వం ఇచ్చిన నమూనా 60 గజాలలో ఇల్లు కట్టుకుంటే మా కుటుంబానికి సరిపోదు. కాబట్టి నాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రద్దు చెయ్యమని గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# వద్దిరాజును కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు.

ప్రజా గొంతుక /కేసముద్రం/ మే/ 12 కేసముద్రం పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వారి స్వగృహం బంజారా హిల్స్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి పట్టణ అధ్యక్షులు ఆగే రాము ప్రధాన కార్యదర్శి గొట్టం శుభాష్ గొట్టం లక్ష్మినారాయణ గుంజాపొడుగు శ్రీనివాస్ గుంజాపొడుగు రాజశేఖర్ బనిశెట్టి సత్యనారాయణ హరిదాస్ వేణు కస్తూరి వెంకటేశ్వర్లు ధబెటి సంతోష్ తరాల కార్తీక్ పూజల సతీష్ సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి పిర్యాదులను పోలీస్ అధికారుల సమక్షంలో పరిశీలించిన...

జిల్లా ఎస్పీ శ్రీ.టి. శ్రీనివాస రావు ఐపీఎస్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజా గొంతు):

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ.టి. శ్రీనివాస రావు ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలోస్వీకరించిపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లను , పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలోవడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు హెూటల్ ను కూల్చాడని -01 ఫిర్యాదు.ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగింది అని తెలిపారు.



# సంజీవని వనాన్ని సందర్శించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో నిర్మితమైన సంజీవని వనంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి వచ్చాయి. దీనితో, ఆమె ఆకస్మికంగా వనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు.ప్రజల నుండి నేరుగా సమాచారం తీసుకున్న ఆమె, వనంలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం, పార్క్ నిర్వహణ, వనంలో సౌకర్యాల విషయంలో ప్రజల అభ్యంతరాలను సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్నారు.ఈ సందర్భనలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుదు సమైక్య జ్యోతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి,కమరాతిదేవి కళ్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం,(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలోని కొలనుకూడా గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి కమరాతి దేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీరప్ప స్వామి మరియు కమరాతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులమధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు. అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈవిధమైన సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను నిలుపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ,స్థానిక మాజీ సర్పంచ్ గీతేశ్వరిగణేష్ ,బీరప్ప,మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహ రెడ్డి,కాకి దశరథ,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాస్కు బాబు ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్ పొట్టి ఆనంద్,దేవీలాల్ నాయక్,సామ మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మస్కు మహేష్,గణేష్ గౌడ్,శంకరి తిరుపుతయ్య,రవీందర్ ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీజీఎప్ సెట్ ఫలితాలలో

రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన అభిప్రాయ్ అభినందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ప్రజా గొంతుక /బంజారాహిల్స్/ మే /12



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో (2300) ర్యాంకు సాధించిన ఆకుతోట అభిప్రాయ్ కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కారం చేసి అభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,చదువును ఇష్టపడి చదివే వారు భవిష్యత్ లో మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు.ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ,బ్రౌన్ కాలేజ్ లో అధ్యాపకురాలిగా పనిచేసే అరుణకుమారి దంపతుల కుమారుడు అభిప్రాయ్.ఎల్ కేజీ నుంచి ప్లస్ టూ(ఇంటర్,సిబిఎస్ఈ) వరకు ఖమ్మంలోని హార్వెస్ట్ విద్యాసంస్థలో అభిప్రాయ్ విద్యనభ్యసించారు.రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన అభిప్రాయ్ ను హార్వెస్ట్ ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డితోపాటుఅధ్యాపకులు, బంధుమిత్రులు అభినందించారు.

# మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో నిర్మితమైన భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దాహార్తి తీర్చడానికి ముందస్తు చూపుతో ముందుచూపుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఓవర్ ట్యాంకులు నిర్మిస్తే ఇప్పటికే నిర్మాణం పూర్తైనప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుదు సమైక్య జ్యోతి అశోక్, మరియు పలు అధికారులు గుర్రం గూడా గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లపడకల్ సీజన్-9 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.

యువకులు అన్ని రంకాల్లో ముందుండాలి: సంగం భాస్కర్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరంచిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలో గత వారం రోజులుగా కొనసాగిన సీజన్-9 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం అత్యంత ఉత్కంఠభరితంగా ముగిసింది.ఎండను లెక్కచేయకుండా యువత క్రమశిక్షణతో క్రికెట్ ఆడి తమ ప్రతిభను చాటారు.ఫైనల్ మ్యాచ్ ఆసక్తికరంగా సాగి,ప్రేక్షకులను అలరించింది.ఈ టోర్నమెంట్‌లో తొలి బహుమతి ఎల్కటి రాఘవేందర్ అండ్ టీం గెలుచుకోగా,రన్నర్ కప్‌ను హెచ్.సుధాకర్ అండ్ టీం సొంతం చేసుకుంది. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడిన యువకులకు,గ్రామ ప్రజలకు టీం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా ఈ సీజన్‌కు పూర్తి స్పాన్సర్‌గా 1,50,000 రూపాయలతో సహకరించిన కుమ్మరిండ్ల రాజేష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,యువత ప్రతి రంగంలో ముందుండాలి.గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐ.నరసింహ గౌడ్,మాజీ ఉపసర్పంచ్‌లు ఆవుల కుమార్,ఆవుల మల్లేష్,జి.నరేష్,టోర్నమెంట్ సభ్యులు,గ్రామ యువకులు,ప్రజలు పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి కర్ణన్ ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 12 (ప్రజాగొంతుక) :

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ను ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్ ను ఎమ్మెల్యే గాంధీ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ దృష్టికి తీసుకెళ్లారు.. రాబోయే వర్షాకాలం లోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని,మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కానీలలో మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి ఉన్నారు.




# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 12 (ప్రజాగొంతుక) :

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి నర్సులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి పిహెచ్ సి వద్ద ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటం ముందు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య అధర్ హబీబ్ సిద్ధిఖి, స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హెచ్ సి యు అతిథులుగా డాక్టర్ బి.సి. రామన్న సత్యసాయి సేవా సమితుల కన్వీనర్, ఈ. దేవానంద్ యాదవ్ - సోషల్ వర్కర్ లు విచ్చేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్య సేవలందిస్తున్న నర్సుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు.ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి రోగులపట్ల ప్రేమానురాగాలు చూపిస్తూ వివిధ ప్రభుత్వ వైద్యశాలలలో (నిమ్స్, శేరిలింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్, ఏరియా ఆసుపత్రి పటాన్ చెరు, ఈఎస్ఐ ఆసుపత్రి ఆర్ సి పురం, బిహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రి, హాఫీజ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్, ప్రభుత్వ బస్తీ దవఖానాలలో, హెచ్ సి యు హెల్త్ సెంటర్, సిజిహెచ్ఎస్, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి) సేవలందిస్తున్న సేవామూర్తులైన 80 మంది నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి)లతో సత్కరించారు.ఈ కార్యక్రమం ఈ దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, కొండల్ రెడ్డి, బాలరాజు, విజయలక్ష్మి, నాగమణి, జి.వి. రావు, సత్యనారాయణ, ప్రేమ్ %జ%సింగ్, జిల్ మల్లేష్, ఖాదర్ మొయినుద్దీన్, శివపామిరెడ్డి, ఇమామ్, పాండు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ -పాలకుల వైఖరి " పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో, వెంచర్ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఆనాడు మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ,భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలీ 600 ఇచ్చి,పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి,ప్రమాద బీమా సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, ఆదిముల నందీశ్వర్, మానే సాలయ్య, ఎర్ర శ్రీకాంత్, కాసం వెంకటేష్, రొడ్డ బగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి, యాట బాలరాజు, యాట ముత్యాలు, ఈ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టరు పోతుగంటి వీరాచారికి సాహిత్య రత్న అవార్డు ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్,(మే12) సూర్యాపేట:

ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు ఐఎస్ ఓ పొందిన అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ- శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల మే 10,11,శని, ఆదివారాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా,ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి, గోపాల స్వామి కళ్యాణ మండపం సెంట్రల్ హాలు నందు అంతర్జాతీయ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి సారాధ్యంలో జాతీయ సమన్వయకర్త శ్రీమతి కొల్లి రమావతి , జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారధి ఆధ్వర్యంలో నాన్ స్టాప్ గా రెండు రోజులపాటు నిర్వహించిన, ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు -శ్రీ శ్రీ కళా వేదిక సాహిత్య పటాభిషేక మహోత్సవాల కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, డా. పోతుగంటి వీరాచారికి సాహితి రత్న అవార్డును అంతర్జాతీయ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ప్రపంచ తెలుగుసాహితీ సంబరాలలో పాల్గొని కవిత గానం చేసిన డా. పోతుగంటి వీరాచారిని, ప్రతిభను గుర్తించి గజమాలతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రం తోపాటు అవార్డును అందజేశారు. వీరాచారి వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తూ గత ఆరు సంవత్సరాలుగా సాహితీ రంగంలో విశేష కృషి చేస్తూ,శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ తెలుగు భాష వికాసానికి తమ వంతు నిర్విరామ కృషితో తాను సాహిత్య ప్రతిభను ప్రదర్శిస్తూ పలు జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. పోతుగంటి వీరాచారి పలువురు అభినందించారు. ఆయన మాట్లాడుతూ, అద్భుత అవకాశం కల్పించిన సంస్థ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నియోజకవర్గంలో లింకు రోడ్లను ఏర్పాటు చేయండి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 12 (ప్రజాగొంతుక) :



జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానార్( సీసీపీ) శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు లింక్ రోడ్డుల అభివృద్ధి పై ఎమ్మెల్యే గాంధీ చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి ఎమ్మెల్యే గాంధీ తెచ్చారు.

1.శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని

2. %జీచీఖ% నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం

3. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు

4. %ఎమీ% స్వర్ణపురి నుండి %భాజీ=% ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు

5. నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు

6. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు.

7. ముంబాయి జాతీయ రహదారి పై హోమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పైన పేర్కొన్న లింక్ రోడ్లు, రోడ్డు విస్తరణ పనుల పురోగతి పై,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ తెలిపారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించడం జరిగినది అని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. అదేవిధంగా సకాలంలో రోడ్లు, లింక్ రోడ్లు, అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# వడదెబ్బ నుండి ప్రజలు రక్షించుకోవాలి...

-ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని సూచించిన సారథి ప్రభుత్వ కళాకారులు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెలబండ గ్రామంలో ప్రస్తుత మండే ఎండా కాలంలో ప్రజలందరూ వడదెబ్బ భారి నుండి కాపాడుకొని వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ ఉద్యోగులు పాటల రూపంలో డప్పు కొడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.రాష్ట్ర చైర్మన్ వెన్నెల గద్దర్, జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆరీఫుద్దీన్ సౌజన్యంతో సాంస్కృతిక సారథి జిల్లా ప్రభుత్వ కళాకారు లఅ ధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో సోమవారం మల్దకల్ మండలం మద్దెల బండ గ్రామంలో ప్రజలు కళాకారు లుప్రసా .రమాదేవి.కేశవులు.భూపతి.హజరత్,స్వామి,కవిత,కృష్ణ,ప్రజలకు,ఎండల నుండి కాపాడు కోవడానికి తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

# మానసికల్లాసానికి యోగ పై అవగాహన

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 12 :




మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపు ఏప్రిల్ 27 నుండి ప్రారంభం అయింది. ఈ క్యాంపులో విద్యార్థులకు చదువుపై మెలికలు నేర్పిస్తూ మానసికోల్లాసానికి వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు యోగ పైన అవగాహన కల్పించారు. రిటైర్డ్ బిడిఎల్ ఉద్యోగి అయిన బాసంపల్లి సురేందర్ గౌడ్ గురూజీ వివిధ రకాల ఆసనాలను విద్యార్థులచే వేయించారు. ఈ సందర్భంగా గురూజీ బాసంపల్లి సురేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొందించడానికి, మానసిక ఉల్లాసానికి యోగ ఎంతో అవసరం అనీ, భవాని ఉత్సవ కమిటీ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం గ్రామ బిజెపి అధ్యక్షుడు బొందిల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు స్నాక్స్ ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుర్రాల ఆంజనేయులు, కమ్మరి నరేందర్, మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధాన కార్యదర్శి గుల్లయగారి సుదర్శన్, సంద్ర రాఘవులు, హారిక, భార్గవి,జోష్న లు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్ర స్ఫూర్తితో సేవలందిస్తా

తిరందాసు ధనుంజయ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మహనీయుల జీవిత చరిత్ర స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తానని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరందాసు ధనుంజయ తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రివర్యులు తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా యూనిటీ ద మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరిట రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రానికి ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును సాధించడంతో పాటు కెమిస్ట్ స్టాండర్డ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్కు జిల్లా అధ్యక్షుడిగా మూడవ పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు, సార్వలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కడపు భాస్కర్ కోశాధికారి కొండూరు భాస్కర్లను సైతం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చిరందాసు ధనుంజయ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మహనీయుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట చిత్రాన్ని నిర్మించడం తన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఎలాంటి లాబాపేక్షను ఆశించకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజానీకం కోసం చనిపోయేవరకు పని చేశారని తెలిపారు. నేటి తరం యువత బాపూజీని ఆదర్శంగా తీసుకొని జీవనం సాగించాలని కోరారు. రానున్న రోజుల్లో మరింత మంది మహనీయుల ఆశయ సాధన కోసం పనిచేయడంతో పాటు వారి జీవితాలను ఆధారంగా బయోపిక్ చిత్రాలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం సంక్షేమానికి కూడా పాటుపడతామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు శంకరయ్య, చౌటుప్పల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యాడపు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరందాసు వెంకటేశం, ఉపాధ్యక్షులు గార్దాసు నరసింహ, తొర్పునూరి వెంకటేశం గౌడ్, దూడల రమేష్ గౌడ్, కోశాధికారి తిరందాసు వేణు, ప్రతినిధులు కటకం ప్రశాంత్, గర్దాసు భాస్కర్, జల్ల వినోద్, మెగావత్ పరమేష్ నాయక్, రచ్చ వెంకటరమణ, వేముల భాగ్యలక్ష్మి, తీరందాసు నరహరి, చిట్టిప్రోలు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# మే 20 న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

బి కార్మిక వర్గానికి ఐ ఎఫ్ టి యు పిలుపు కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్,(మే12) సూర్యాపేట:

మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా ఈరోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలగా చేసే నాలుగు లేబర్ కోడ్ లు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, హమాలీ యూనియన్ నాయకులు మడిపడిగా పురుషోత్తం, పాల బిందెల వెంకన్న, జాలే గురుమల్లు, ఖమ్మపాటీ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఐక్యం కావాలి

ప్రజా పోరాటాల నిర్మాణమే ఏకైక మార్గం ఎం సిపిఐ (యు ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(మే12) సూర్యాపేట



కమ్యూనిస్టులు ఐక్యం కావాలని, అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాల నిర్మాణమే ఏకైక మార్గమని ఎం సిపిఐ (యు ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (యస్) మండలం ఏపూరు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ అవిరె అప్పయ్య అధ్యక్షతన ఏపూరు ఎర్రజెండా ముద్దు బిడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవం సందర్భంగా ఆయన సొంత గ్రామం ఏపూరు నుంచి అమర జ్యోతి ప్రారంభ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూమాట్లాడుతూ ఏపూరు గ్రామంలో మద్ది కాయల రామయ్య అనంతలక్ష్మి ప్రథమ కుమారునిగా జన్మించిన కామ్రేడ్ ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొంటు భూమి, భుక్తి, విముక్తి పోరాటం లో అగ్రభాగాన నిలిచినారని, సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట నుంచి అసెంబ్లీ కి ఎన్నికై అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడిన తీరు అన్ని వర్గాలకు ఆదర్శం అని పలితంగా సహించని భూస్వాములు, పెత్తందార్లు ఓంకార్ పై అనేక సార్లు హత్యాప్రయత్నం లు చేశారు అని దానిలో భాగంగా ఓల్డ్ యం యల్ ఏ క్వార్టర్స్ లో బాంబు దాడులు జరిగాయి అని ఇలా నిత్యం ప్రాణాలు చేతిలో పెట్టుకొని ప్రజల సమస్యలకు పరిష్కారం కావాలని రాజి లేని పోరాటం చేసిన ఓంకార్ ఉమ్మడి నల్గొండ ఏపూరు బిడ్డ ఓంకార్ గారు కావడం, ఎర్రజెండా ముద్దు బిడ్డలు భీం రెడ్డి నర్సింహా రెడ్డి, మల్లు స్వరాజ్యం కూడా సాయుధ పోరాటానికి నేతృత్వం వహించటమే కాకుండా చట్ట సభల్లో కూడా ప్రజా సమస్యలపై పోరాడి వన్నె తెచ్చిన నేతలు అని ఓంకార్ తో కలిసి చేసిన పోరాటాలు త్యాగాలు నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన అమరవీరుల గేయాలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. సభ అనంతరం ఓంకార్ శత జయంతి సందర్భంగా అమర జ్యోతి ని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభించారు. అనంతరంగ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఓంకార్ పెద్ద కుమారుడు మద్ది కాయల సుధాకర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎం సిపిఐ( యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీకాంత్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, బెల్లంకొండ సత్యనారాయణ, ఓంకార్ కోడలు మద్ది కాయల ప్రభావతి, ఎం సిపిఐ (యూ)నాయకులు వస్కుల సైదమ్మ, ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్, పోతుగంటి కాశి, సిపిఎం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన బోయిన ఉపేందర్, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, వరికుప్పల మహేష్ , ఎరుకలి నాగరాజు, నాయకులు యాతాకుల వెంకన్న, న్యూ డెమోక్రసీ నాయకులు సూదగాని వెంకన్న, జిలేరు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బచ్చల కూర రాంబాబు, కాంపాటి శ్రీను, శ్రీకాంత్, పిడమర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ లో కార్తికేయ నగర్ ,ఎర్రకుంటఅడ్డ లో భవన నిర్మాణ కార్మికుల జేఏసీ ఏర్పాటు

ఉప్పల్ నియోజకవర్గం 12 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ నందు బి ఎస్ ఏ కార్యాలయం లో భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లా రాధా కృష్ణ హాజరయ్యారు. నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రభుత్వ రాయితీలు,సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తూఈ పథకాలు పొందాలంటే ప్రతిఒక్కరు లేబర్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా భవన కార్మిక జేఏసీ కార్తికేయనగర్,ఎర్రకుంట అడ్డ కమిటీని ప్రకటించారు. కన్వీనర్ గా బొడ్డు శివ, అరుణకాంత్, ప్రెసిడెంట్ గా మద్దికుంట్ల వెంకన్న, జనరల్ సెక్రటరీ గా తేజవత్ వీరన్న, వైస్ ప్రెసిడెంట్ గా దావుల సైదులు,జాయింట్ సెక్రటరీ గా అవుదొడ్డి అంజయ్య, లను ఎన్నుకొని అనంతరం నియామక పత్రాలు అందజేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలోనల్లా రాధా కృష్ణ, కనకమేడల రాంబాబు, కరాటే శ్రీరామ్, టి రాజబాబు, కనుకుంట్ల విజయ్, మల్కారీ అశోక్ బాబు, భవన కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# విజయవంతమైన రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం గల దెందుకూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం మధిర వారి ఆధ్వర్యంలో " రైతు ముంగిట శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త అయినా రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు యూరియా అధిక మొత్తంలో వాడుతున్నారని దీనివల్ల చీడపీడల సమస్య పెరగవచ్చు అని యూరియా వాడకం తగ్గించుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చు పంట మార్పిడి చేయండి తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చు రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలి అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది మిర్చిలో బంతి) వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదునుకోవడం వలన ఉపయోగాలు వరి వేసే రైతులు రెండు మూడు సీజన్లకి ఒకసారి అయినా జింక్ దుక్కిలో వేసుకోవాలి అని చెప్పారు. ఏ డి ఏ విజయ చంద్ర మాట్లాడుతూ పచ్చిరొట్టలు వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు మరియు వేసవిలో దుక్కి దున్నుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అంతేకాకుండా వచ్చే వానాకాలంలో విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం పత్తి విత్తనాలు మొదటి వర్షానికి కాకుండా నేల పూర్తిగా తడిచి మొలకెత్తి తేమ ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోండి మరియు కల్తీ విత్తనాలు రాకుండా ఉండడానికి లూజ్ గా అమ్మే విత్తనాలు కాకుండా ప్యాకెట్ సీడ్ మాత్రమే వాడండి అని చెప్పారు. ఆయిల్ పామ్ పంట వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు రుక్మిణీ దేవి మరియు విజయచంద్ర సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో ఏ ఓ సాయి దీక్షిత్ ఏ ఇ వో ప్రవళిక మరియు దెందుకూరు రైతులు పాల్గొన్నారు.





# హెచ్.ఏ.ఎల్ లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం హెచ్.ఏ.ఎఎల్ లో బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకొని సోమవారం హెచ్ ఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి హేచ్ ఎల్ డీజీమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్ విచ్చేసి బుద్ధుడికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.... గౌతమ బుద్ధుడు బోదించిన సూక్తులు ప్రపంచంలో అందరు పాటిస్తున్నారని శాంతిని నెల కొల్పడం లో ఆయనను మించినవారు లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఆర్సియం ఐఆర్ ప్రహలాద్,సీనియర్ మేనేజర్ సత్యనారాయణ, రికగ్నిసెడ్ రికగ్నైస్డ్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్ కుమార్, ప్రధానకార్యదర్శి శశికుమార్,ఏస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చూడమన్,రవికుమార్ ముదిరాజ్, శ్రీనివాస్ బాబు,నాగార్జున,విజయశ్రీ, పద్మ,లక్ష్మణ్, తిమ్మయ్య, విష్ణు,ప్రేమ్,మురళి, రామకృష్ణ, శ్రీధర్,రమేష్,జోగారావు, ప్రవీణ్, రాంబాబు, బిలియా,తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పోడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

వలిగొండ మే 12 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొలుసుల జగతయ్య తన కుమారుని అనారోగ్యం కారణంగా ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 60,000 రూపాయలు మంజూరు కావడంతో సోమవారం రోజున వారికి ఇట్టి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, కంచి రాములు, పాశం స్వామి, పల్సం భాస్కర్, బుగ్గ మనోజ్ కుమార్, జక్కిడి చంద్రారెడ్డి పర్వతం రాజు, కల్లెం జంగారెడ్డి, బుగ్గ మల్లయ్య, మంద రాజు, వల్లమల్ల జాన్, బుగ్గ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు..

అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా టి లి. నరసింహ రాజుఎంపిక

మేడిపల్లి మండలం 12మే2025

పోలీసు అంటే ఇలా ఉండాలిఅనేక కోణాల నుండి ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ఎంపికయ్యారు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ఒకరు. సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఉప్పల దయాకర్ వారిని అభినందిస్తూ సెలవులో సత్కరించడం జరిగినది

## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5,000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారుల గతంలో ఏదైనా ఎన్.పి.ఏ ఉందా, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మే 14 వరకు ఎంపిడిఓలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి గారికి సమర్పించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిఆర్డిఓ అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆమోదంతో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం తుది జాబితా ప్రకారం లబ్ధిదారుని పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి..

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు . ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ స్థలం పై కబ్జా దారుల కన్ను

రాత్రికి రాత్రే షెడ్ల ఏర్పాటు కాపాడాలని కోరుతున్న స్థానికులు
మేడిపల్లి మే 12 (ప్రజా గొంతుక ప్రతినిధి)



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భరత్ పుర కాలనీలో కబ్జాకు గురవుతున్న స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు కోరారు. సోమవారం సంబంధిత స్థలాన్ని పరిశీలించిన కాలనీవాసులు మాట్లాడుతూ.. భరత్ పుర కాలనీ సర్వే నంబర్ 42లో 375 గజాలతో ప్లాట్ నంబర్ 21 ఉందన్నారు. ఈ స్థలంలోనే ఎన్నో సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలు బతుకమ్మ వేడుకలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను సైతం నిర్వహిస్తామన్నారు. ఇదే స్థలంలో కాలనీ కమ్యూనిటీ హాల్ కోసం షెడ్డు నిర్మించి వినాయక విగ్రహాన్ని సైతం ప్రతిష్టించామని గుర్తు చేశారు. కానీ కొంతమంది వ్యక్తులు నకిలీ రిజిస్ట్రేషన్ పేపర్లను సృష్టించి ఆ ప్లాట్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు నిన్న రాత్రి సమయంలో ఒక రెడీమేడ్ ఇనుప షెడ్డును తీసుకొచ్చి సంబంధిత స్థలంలో ఉంచారని, ఇదేంటని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన తమకు న్యాయం జరగడం లేదని ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని వారు కోరారు.

# బూరుగు లక్ష్మమ్మకు నివాళు లార్పించినపలువురు నాయకులు

భువనగిరి మే 12 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట రిపోర్టర్ బూరుగు వెంకటేశం తల్లి బూరుగు లక్ష్మమ్మ దశదినకర్మ సందర్భంగా పలువురు నాయకులు హాజరయి లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా. నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, ఐలు సంఘం కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేషం,సిపిఎం పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,లావణం ఉపేందర్, సంగిశెట్టి బాలరాజ, రాపోలు ప్రభాకర్, కుందూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో సోమవారం బౌద్ధ క్షేత్రం లో గౌతమ బుద్ధుని 2569 జయంతి పురస్కరించుకొని పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు మాట్లాడుతూ గౌతమి బుద్ధుడు నడిచిన నేల దూళి కట్టని ప్రాచన చరిత్రలో కూడా దవిలి కోటగా ఉందని ఆయన అన్నారు. గౌతమ బుద్ధుడు ఆలోచనలో కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు బాలసాని పరశురాములు గౌడ్, కమిటీ సభ్యులు, సుల్తానాపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, పుల్లారావు, అభిమానులు, బుద్ధిష్టులు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు....



# యదేచ్ఛగా మట్టి తవ్వకాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 12:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి గ్రామంలో సోమవారం యదేచ్ఛగా ఇలాంటి అనుమతులు లేకుండా గ్రామ చెరువులో నుండి మట్టి తవ్వకాలను జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలించడం జరుగుతుంది. దీనిపై సంబంధిత ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# గుడుంబా స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి

- 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 10 లీటర్ల గుడుంబా పట్టివేత, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై దాడి చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం మరియు పది లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన గండికోట కనకయ్య కొలనూరు గ్రామం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,, గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. దాడి లో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ రాజు రాజేందర్ అశోక్ లు పాల్గొన్నారు.



# తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

తెలుగుదేశం రాష్ట్ర పరిశీలకులు బయ్య నారాయణ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులుభయ్యా నారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్లో సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి నాతాల రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టిడిపిసూర్యాపేట నియోజకవర్గం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందని గుర్తు చేశారు. నిరుపేదల కష్టాలను తొలగించేందుకు ఎన్టీ రామారావు 1982 మార్చి 22 తేదీన తెలుగుదేశ పార్టీని స్థాపించరాన్నారు. ఈనెల 27 28 29 తేదీలలో జరిగే మహానాడు సభను ఉద్దేశించి సూర్యాపేట నియోజవర్గంలో విస్తృతంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది నాయకులు తెలుగుదేశాన్ని వీడి వివిధ పార్టీల్లోకి చేరి పదవులు పొందినప్పటికీ కార్యకర్తలు మాత్రం తెలుగుదేశం పార్టీని వీడలేదని ముమ్మాటికీ తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే కర్మాగారం అని తెలిపారు. నాతాల రామ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పలాలను ప్రజలంతా అనుభవిస్తున్నారన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.అనంతరం పలు మండలాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధరావత్ వెంకన్న నాయక్ ,రామాచారి, గాజుల వెంకన్న, ఏర్పుల లింగయ్య, శెట్టిపల్లిసైదులు, గోవిందా చారి, కారంగుల సైదమ్మ, వీరారెడ్డి, సోమిరెడ్డి ,నాగయ్య పాల్గొన్నారు

# జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్..

# మేనల్లుడు ఎర్ర.పవన్ దశదినకర్మ

జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్... మేనల్లుడు పాపారాయుడు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంచి క్రికెటర్. పాపారాయుడు, చిన్న, అలియాస్ ఎర్ర.పవన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)







రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామం లో ఘటన... ఎర్ర.పవన్ 28సంవత్సరాలు తండ్రి ఎర్ర.సత్తయ్య పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన పాపారాయుడు చిన్న అలియాస్ ఎర్ర పవన్ తెలంగాణ అసైన్డ్ భూమి రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.... పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన పవన్ గొల్లపల్లిలో ఉండే తన బావ వాళ్ళ ఇంటికి 9వ తారీకు శుక్రవారం రోజున వెళ్లడం జరిగింది భోజనం చేసిన అనంతరం.. తన బావతో కలిసి... రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతున్న సందర్భంలో.. గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి... బైక్ తో ఢీకొనడంతో.. అక్కడినుండి శంషాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.. అనంతరం అక్కడ.. మాతో కాదు అని చెప్పడంతో గచ్చిబౌలి నానకరం కూడా స్టార్ హాస్పటల్లో అడ్మిట్ చేయడం జరిగింది పదవ తారీకు శనివారం మధ్యాహ్నం 11 గంటల 30 నిమిషాలకు బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది సాయంత్రం నాలుగు గంటల 55 నిమిషాలకు మరణించినట్టుగా డాక్టర్లు వెల్లడించారు... పవన్ అంటే ఒక పవర్ లాగా చూసే... స్నేహితులు.. ఎక్కడ క్రికెట్ టోర్నమెంట్ జరిగిన ఏ ఒక్కచోట ఓడిపోకుండా ప్రతిచోట విజయాలను సాధించుకుంటూ... వస్తున్న వ్యక్తి అతి త్వరలోనే జిల్లాస్థాయి. రాష్ట్రస్థాయిలో వెళ్తాం అనుకునే సందర్భంలో.. ఈ యొక్క ఘటన జరిగిన. వెంటనే చుట్టుపక్కల ఉన్న అన్ని గ్రామాల స్నేహితులందరూ కూడా శ్లోకసముద్రంలో మునిగిపోయారు అలాగే గ్రామస్తులు తన స్నేహితులైనటువంటి క్రికెటర్లు మరణ వార్త తెలుసుకున్న వెంటనే. హాస్పిటల్ కి కావచ్చు మరియు ఇంటి దగ్గరికి కావచ్చు ఎక్కడ చూసినా.. జనసంద్రంగా మారిపోయింది.. గచ్చిబౌలి నాన్నకు ప్రేమ కూడా ఆస్పటల్ నుండి నిన్న అనగా 11 వ తారీకు రోజున స్టార్ హాస్పిటల్ నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించి ఉస్మానియా ఆస్పత్రిలో పోస్ట్మార్టం నిమిత్తం పెద్ద షాపూర్ గ్రామానికి తరలించడం జరిగింది అనంతరం అంత్యక్రియలు నిర్వహించడం అంత్యక్రియలు పూర్తయ్యేసరికి రాత్రి 10:30 నిమిషాల వరకు యొక్క అంతక్రియలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది చిక్కిరి శ్రీకాంత్ జర్నలిస్ట్ తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్

# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి:

## సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవిద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తమ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాధవరావు మాట్లాడుతూ.. వినియోగదారులకు మరింత చేరువయ్యి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో 2024 జూన్ 17న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ఇప్పటివరకు ఈ ప్రజావాణి ద్వారా 469 ఫిర్యాదులు అందగా,అందులో 451 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లులు, మీటర్ల సమస్యలు,విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, కేటగిరీ మార్పు, పేరు మార్పు మరియు ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఫిర్యాదు యొక్క ప్రాముఖ్యతను బట్టి, వాటిని వెంటనే లేదా కొంత వ్యవధి తీసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.సర్కిల్ పరిధిలోని సర్కిల్ కార్యాలయం, డివిజన్ కార్యాలయం,ఈఆర్వో,సబ్ డివిజన్ కార్యాలయం మరియు సెక్షన్ కార్యాలయాలలో విద్యుత్ ప్రజావాణి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని మాధవరావు తెలిపారు.వినియోగదారులు డివిజన్, ఈఆర్వో,సబ్ డివిజన్ మరియు సెక్షన్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, అలాగే సర్కిల్ కార్యాలయంలో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఫిర్యాదులను అందజేయవచ్చని ఆయన సూచించారు. విద్యుత్ ప్రజావాణి మరింత సమర్థవంతంగా పనిచేయడానికి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని, వినియోగదారుల ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం వినియోగదారులకు అందుబాటులో ఉంటూ, ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఘనంగా జర్నలిస్ట్

# వివాహదినోత్సవ వేడుకలు.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల సాక్షి దినపత్రిక జర్నలిస్ట్ జంగిలి బిక్షపతి రజిత దంపతుల 26 వ వివాహ దినోత్సవ వేడుకలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ దంపతులకు బచ్చన్నపేట మండలం జర్నలిస్టులు శాలువలతో సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి వివాహాలు వేడుకలు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వీర గౌడ్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మల్లేష్,స్వామి, సాయిబాబా, మధుకృష్ణ , ,బాలనరసయ్య ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గొల్లపల్లి కుమారస్వామి

# జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక/జనగామ:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమురవెల్లి మాజీ దేవస్థాన చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 45 ఏళ్ల పై నుండి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని,పార్టీకి అనేక సేవలు అందించారని కొనియాడారు.ఇలాగే పార్టీకి మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి,మాజీ ఎంపీటీసీ భూక్యా కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ లకు

# ఎఎస్ఐ లుగా పదోన్నతి:





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపదోన్నతులతో విధుల పట్ల మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాగొంతుక: మే 12 :చెన్నూరురాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మైనింగ్ ఎస్ఆర్వో నగావత్ నరేష్ నాయక్ పేర్కొన్నారు. కిష్టంపేట గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు గుట్టు చప్పుడు కాకుండా సుద్దాల వాగు నుండి తరలిస్తున్న ఇసుక ట్రాక్టరుతో పాటు సుబ్బరాం పల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ బీఆర్ఎస్ నాయకుడికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని ఆయన తెలిపారు. ట్రాక్టర్లు పట్టుకునే సమయంలో అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆన్లైన్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులపై కిష్టంపేట కాంగ్రెస్ నేత దాడికి సైతం యత్నించాడని, అక్రమంగా ఇసుక తరలించడమే కాకుండా అడ్డువచ్చిన వారిపై దాడికి యత్నించడం సమంజసం కాదని, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక దందా నిర్వహించేవారు ఎంతవారైనా ఉపేక్షించబోమని, పట్టుకున్న ట్రాక్టర్లను చెన్నూరు పోలీసులకు అప్పగించినట్లు నరేష్ తెలిపారు.

# పైపు లైన్లకు మరమ్మత్తులు



ప్రజాగొంతుక: మే 12 :చెన్నూరుచెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో గోదావరి రోడ్డున లీక్ అవుతున్న పైపు లైన్లకు మరమ్మత్తులు నిర్వహించినట్లు చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముందు చూపు లేకుండా పైపు లైన్లు వేశారని, మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనుల్లో భాగంగా లీకులు ఏర్పడగా, గత కొద్ది రోజులు మున్సిపాలిటీలోని పలు వార్డులకు నీటి సరఫరా నిలిచిపోయిందని, ఇట్టి మరమ్మత్తులతో మున్సిపాలిటీలోని ప్రతీ వార్డులో నీటి సమస్య అనేదే ఉండదని, వేసవికాల నేపథ్యంలో ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే వెంటనే వార్డు ఆఫీసరుకు సమాచారం అందించి, తమకు సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ ప్రజలు సహకరించాలని కమీషనర్ మురళీకృష్ణ కోరారు.